VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
నిజామాబాద్ జనవరి 08 బుధవారం 2025
వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 174
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## మార్చి నాటికి డీపీఆర్‌లు సిద్ధం



**మెట్రో విస్తరణ పనులకు ఏప్రిల్‌లో టెండర్లు పిలవాలి**

**మెట్రో విస్తరణలో భాగంగా చేపట్టిన శామీర్‌పేట, మేడ్చల్, ఫ్యూచర్ సిటీ మార్గాలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లు మార్చి నెలాఖరు నాటికి సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.**

హైదరాబాద్: మెట్రో విస్తరణలో భాగంగా చేపట్టిన శామీర్‌పేట, మేడ్చల్, ఫ్యూచర్ సిటీ మార్గాలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లు మార్చి నెలాఖరు నాటికి సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వాటికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం పొంది ఏప్రిల్ నెలాఖరుకు టెండర్లు పిలవాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్లు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై మంగళవారం తన నివాసంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. "రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ.), జేబీఎస్-శామీర్‌పేట మెట్రో (22 కి.మీ.), ప్యారడైజ్-మేడ్చల్ మెట్రో (23 కి.మీ.) మార్గాలకు సంబంధించి భూసేకరణ వెంటనే పూర్తి చేయాలి. ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఎలైన్‌మెంట్ రూపొందించేటప్పుడే క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలి. మేడ్చల్ మార్గంలో ఇప్పటికే ఉన్న మూడు ఫ్లైఓవర్లను దృష్టిలో ఉంచుకొని మెట్రో లైన్ నిర్మించాలి. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలి. ఆ మెట్రోలు ఒకేచోట ప్రారంభమయ్యేలా

శామీర్‌పేట, మేడ్చల్ మెట్రోలు ఒకేచోట ప్రారంభమయ్యేలా చూడాలి. అక్కడ అధునాతన వసతులు, భవిష్యత్ అవసరాలకు

తగినట్లు భారీ జంక్షన్ ఏర్పాటు చేయాలి. ఆయా ప్రాంతాలవారు ప్రతి పనికి నగరంలోకి రావాల్సిన

అవసరం లేకుండా అక్కడే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఆ జంక్షన్‌ను అభివృద్ధి చేయాలి. దీనికి సంబంధించిన పూర్తి ప్రణాళికను తయారుచేయాలి. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్(హెచ్‌జీసీఎల్) కింద రేడియల్ రోడ్ల

నిర్మాణం చేపట్టాలి" అని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు(మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, పురపాలక ముఖ్య కార్యదర్శి దానకిశోర్, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి,

హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ప్రాధాన్య కార్యక్రమాల కమిషనర్ శశాంక తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు తలచుకుంటే గాంధీభవన్ పునాదులు ఉండవు ఘాటుగా హెచ్చరించిన బండి, ఏలేటి.,ధర్మపురి**

## నాంపల్లిలో.. కాంగ్రెస్, భాజపా కార్యకర్తల ఘర్షణ

- ప్రియాంకగాంధీపై బిజెపి నేత అనుచిత వ్యాఖ్యలు
- పరస్పర దాడులకు తెగబడ్డ కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు
- నాంపల్లి బిజెపి కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడి
- ప్రతిగా గాంధీభవన్‌పై దాడికి దిగిన బిజెపి శ్రేణులు
- రంగంలోకి దిగి చెదరగొట్టిన పోలీసులు

**హైదరాబాద్:** బిజెపి, కాంగ్రెస్ శ్రేణులు పరస్పర దాడులతో హైదరాబాద్ నాంపల్లి ప్రాంతంలోని ఈ రెండు పార్టీ ఆఫీసుల వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై ఢిల్లీ బీజేపీ కాల్కాజీ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బిదురి చేసిన వ్యాఖ్యలపై వివాదం కొనసాగుతోంది. రమేష్ బిదురి వ్యాఖ్యలకు నిరసనగా, రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కేంద్ర మంత్రులను అడ్డుకోవాలని యూత్ కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాద్ నాంపల్లి మిగతా 2లో



## కాంగ్రెస్ అంటేనే కన్నింగ్

- ఇవాళ్టి అడ్డంకులే రేపటి విజయానికి సోపానాలు
- నా పునరాగమనం ఎదురుదెబ్బ కంటే బలంగా ఉంటోంది
- క్వాష్ పిటిషన్ కొట్టివేత తరవాత ఎక్స్‌లో కెటిఆర్‌ఎస్ పోస్ట్

2లో..

## ఎదురు దెబ్బల నుంచి బలంగా పుంజుకుంటా

### హామీల అమలుకు వంద కొర్రీలు



**బీఆర్‌ఎస్ శ్రేణుల్లో ఆందోళన**

**ఏం జరుగుతుందనే ఆరా**



కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటికొస్తారు: హరీశ్ రావు



రూపాయి అవినీతి కూడా జరగలేదు : పువ్వాడ అజయ్

### బ్లాక్ మెయిల్ రాజకీయాలకు భయపడేది లేదు


కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి ప్రజల దృష్టి మరల్చారని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. రైతు భరోసాను రూ.15వేల నుంచి రూ.12వేలకు తగ్గించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే ఆయనపై కేసులు పెడుతున్నారు. ఇంకా చాలా మంది నేతలపై రేవంత్ రెడ్డి కేసులు పెడుతారు. ఇలాంటి బ్లాక్ మెయిల్ రాజకీయాలు, అక్రమ కేసులకు భయపడేది లేదు. అరెస్టులు మాకు కొత్త కాదు. దీనిపై న్యాయవాదుల సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడుతాం. హైకోర్టు తీర్పు కాపీ పూర్తిగా పరిశీలించాక నిర్ణయం తీసుకుంటాం. ఈ కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటికొస్తారు" అని హరీశ్ రావు వెల్లడించారు.


హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. కాగా, క్వాష్ పిటన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో బీఆర్‌ఎస్ శ్రేణులు ఆందోళన

## ఫార్ములా ఈ కార్ రేసు కేసు కీలక మలుపు

**సుప్రీంలో ప్రభుత్వం కేవియట్ పిటిషన్**

**కెటిఆర్‌కు ముందే పిటిషన్ దాఖలు చేయడంతో ఖంగు**





## కేబినెట్ అనుమతులు లేకుండా భారీగా నగదు బదిలీ

- ఆర్థిక శాఖ అనుమతులు లేకుండా ఎలా చేశారు
- విదేశీ సంస్థకు నేరుగా నగదు తరలింపుపై హైకోర్టు విస్మయం
- ఈ లావాదేవీలపై లోతుగా విచరణ జరగాల్సిందే
- క్వాష్ పిటిషన్ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- గ్రీన్‌కో సంస్థలపై ఎసిబి దాడులతో కూపీ లాగే యత్నాలు

# నాంపల్లిలో కాంగ్రెస్, భాజపా కార్యకర్తల ఘర్షణ




బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించారు. రాళ్లు, కోడిగుడ్లతో దాడులు చేసి, రమేష్ బిదూరి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ దాడిలో ఓ బీజేపీ కార్యకర్త తలకు తీవ్ర గాయాలపాలయ్యాడు. దీనికి ప్రతిగా, కోపోద్రిక్తులైన బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలపై కర్రలతో దాడి చేయడానికి ప్రయత్నించడంతో, ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. తరవాత బిజెపి కార్యకర్తలు దాడికి దిగడంతో గాంధీ భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గాంధీ భవన్ ముట్టడించేందుకు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున రావడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పెద్దఎత్తున గాంధీ భవన్ వద్దకు చేరుకున్న కాషాయం కార్యకర్తలు అక్కడ ఉన్న ఫ్లెక్సీలను చింపివేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇరువర్గాల మధ్య పెద్దఎత్తున ఘర్షణ జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బీజేపీ శ్రేణులను అడ్డుకున్న పోలీసులు వారిని అరెస్టు చేశారు.
తెలంగాణలో బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి తీవ్ర రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తూ, రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దాడిని దురదృష్టకరంగా అభివర్ణిస్తూ, ప్రభుత్వ వైఫల్యాన్ని బహిర్గతం చేస్తున్నారు. దాడి అనంతరం, బీజేపీ కార్యకర్తలు గాంధీభవన్‌ను ముట్టడించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. కానీ పోలీసులు అప్రమత్తమై బీజేపీ శ్రేణులను అడ్డుకోవడంతో, గాంధీభవన్ వైపుగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో, బీజేపీ కార్యకర్తలు రాళ్ల దాడి చేస్తుండగా, పోలీసులు వారిని
నియంత్రించేందుకు లాఠీచార్జ్ చేశారు. పలువురిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరోవైపు, ఈ ఘటన తర్వాత బీజేపీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు చేరుకుని నిరసనలు వ్యక్తం చేసారు.

**కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు**

హైదరాబాద్: బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని బిజెపి తీవ్రంగా ఖండించింది. పార్టీ నేతలు ఈ దాడిని తీవ్రంగా తీసుకున్నారు. తాము తలచుకుంటే గాంధీభవన్ ఉంటుందా అని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ మూకలు దాడి చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..10 మంది కార్యకర్తలొచ్చి దాడులు చేస్తుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే గాంధీభవన్ సహా కాంగ్రెస్ కార్యాలయాల పునాదులు కూడా మిగలవని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అధికార పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రాళ్ల దాడులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించాలనుకుంటోందా? పిల్లలు, వృద్ధులకు రాళ్ల తగిలితే పరిస్థితి ఏ విధంగా ఉండేదా తెలియదా? అని నిలదీశారు. బీజేపీ కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా భావించొద్దన్నారు. తప్పుడు వ్యాఖ్యలు ఎవరు చేసినా ఖండించాల్సిందే. చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేగాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. తక్షణమే దాడికి పాల్పడ్డ కార్యకర్తలను అరెస్ట్ చేయాలని
డిమాండ్ చేశారు. బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి స్పందిస్తూ.. బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నానన్నారు. బీజేపీ కార్యాలయం పై కాంగ్రెస్ దుండగులను పంపించి దాడులు చేశారని, కార్యకర్తల తలలు పగలగొట్టారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వ ఉందా..? అని ఆయన ప్రశ్నించారు. ఏం చెప్పాలని అనుకుంటు న్నారు.. ఏమిటి ఈ సంస్కృతి.. రాష్ట్రానికి హోంమంత్రి లేరు.. సీఎం ఏం చెప్పాలని అనుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీసీ చీఫ్ దీనికి బాధ్యత వహించాలని, మహేష్ కుమార్ గౌడ్ వి చిల్లర చేష్టలు అని ఆయన ధ్వజమెత్తారు. దాడికి బాధ్యత వహించి మహేష్ కుమార్ గౌడ్ రాజీనామా చేయాలని, హోం మంత్రి సీఎం చేతుల్లో ఉంది ఆయన రాజీనామా చేస్తారా ? అని ఆయన దుయ్యబట్టారు. దీంతోపాటు.. ఫార్ములా ఈ రేసు కేసు గురించి మాట్లాడుతూ.. కేటీఆర్ అధికారుల ప్రమేయం ఉందని అంటున్నారని, అధికారులను కేటీఆర్ బెదిరించారన్నారు. కేటీఆర్ నిర్దోషి ఐతే నిలబడి ఎదుర్కోవాలని, వాస్తవాలను బయటపెట్టాలన్నారు. గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరిగాయన్నారు మహేశ్వర్ రెడ్డి. ఈ పరిస్థితులపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర
విమర్శలు గుప్పించారు. ఆయన మాట్లాడుతూ, 'బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి దురదృష్టకరమైన ఘటన. ఇది కాంగ్రెస్ పార్టీ అసహనాన్ని, బీఆర్ఎస్ తరహా విధానాలను ప్రతిబింబిస్తోంది. మేము కూడా ప్రతిగా ఇలానే ప్రవర్తిస్తే, మీ జాతీయ నాయకులు ఎక్కడికి దాక్కుంటారో' అని ప్రశ్నించారు. అదే సమయంలో, తెలంగాణలో అవినీతి విషయాలపై ఆయన తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 'కేటీఆర్ ఎంతకాలం తప్పించుకుని తిరుగుతారు? చంచల్‌గూడ జైలుకు వెళ్లాలా లేక తీహార్ జైలుకు వెళ్లాలా అనేది కేటీఆర్ నిర్ణయించుకోవాలి. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడింది. ప్రజల డబ్బును దోచుకుని కోర్టుల్లో పిటిషన్లు వేస్తూ కాలయాపన చేస్తున్నారు. బీజేపీ మాత్రం తెలంగాణలో త్వరలో అధికారంలోకి వస్తుంది,' అని ధర్మపురి భరోసా వ్యక్తం చేశారు. తెలంగాణలో పాలనపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల విధానాలను విమర్శిస్తూ, బీజేపీ తన రాజకీయ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టంగా పేర్కొన్నారు.

# ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23తో ప్రస్తుత అసెంబ్లీ గడవు ముగుస్తుండటంతో ఆలోపే నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఢిల్లీ అంతటా ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నట్లు పేర్కొంది. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఈవీఎంలపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుం డటంపై క్లారిటీ ఇచ్చారు. ఓటర్ లిస్ట్ ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపింది. ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని స్పష్టం చేసింది. గత ఏడాది ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేసింది. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగబోతున్నాయని అన్నారు. ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు సీఈసీ రాజీవ్‌కుమార్ ఖండించారు. ఈవీఎంలతోనే ఫలితాలు పారదర్శకంగా ఉంటాయని, ఈవీఎంల రిగ్గింగ్ జరిగినట్లు ఇంతవరకు ఎక్కడా నిరూపణ కాలేదని ఆయన తెలిపారు. ఈవీఎంల రిగ్గింగ్ సాధ్యం కాదని చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఇదే తనకు చివరి ప్రెస్ మీట్ అని సీఈసీ చెప్పారు. ఓటింగ్ శాతంపై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంపై కూడా సీఈసీ స్పందించారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు కచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడం సాధ్యం కాదని అన్నారు.

# రాజకీయ కక్షతోనే కేటీఆర్‌పై అక్రమంగా కేసు

**హైదరాబాద్:** కేవలం రాజకీయ కక్షతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తప్పుడు కేసులు పెడుతున్నదని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కె.కిశోర్ గౌడ్ ఆరోపించారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేక పోవడంతో వారి ఆగ్రహం నుంచి తప్పించుకునేందుకు కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలతో అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని చూస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని కిశోర్ గౌడ్ హెచ్చరించారు. రేవంత్ రెడ్డి దుర్మార్గాలను ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని, ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేంతవరకూ కేటీఆర్ నాయకత్వంలో నిరంతర పోరాటం చేస్తామన్నారు. ఎన్ని కేసులు పెట్టుకున్నా ప్రజల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు. కాగా, ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు.

# వివాదాస్పద ఆశారామ్ బాపూకు మధ్యంతర బెయిల్

న్యూఢిల్లీ: అత్యాచార కేసులో జీవితఖైదు అనుభవిస్తున్న వివాదాస్పద స్వామిజీ ఆశారాం బాబాకు ఊరట లభించింది. సుప్రీంకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్య కారణాల నేపథ్యంలో న్యాయస్థానం ఆశారాంకు మార్చి 31 వరకు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్‌పై విడుదలైన ఆయన తన అనుచరులను కలవకూడదని కోర్టు ఆదేశించింది. అంతేకాక, ఆశారాం ఆస్పత్రికి వెళ్లేటప్పుడు భద్రతా కల్పించాలే తప్ప ఆయన ఎక్కడికి వెళ్లాలో నిర్దేశించవద్దని పోలీసులను కోరింది. గుజరాత్ మోతేరాలోని ఆశారాం ఆశ్రమంలో పనిచేస్తున్న సమయంలో తనపై ఆయన పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు సూరత్‌కు చెందిన ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2001 నుంచి 2006 మధ్య తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారని ఆమె ఆరోపించింది. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆశారాంతో పాటు మరో ఏడుగురిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో గాంధీనగర్ సెషన్స్ కోర్టు ఆయనను దోషిగా తేల్చింది. మిగిలినవారికి సంబంధించి ఎలాంటి సాక్ష్యాధారాలు లేకపోవడంతో వారిని విడుదల చేశారు. అనంతరం ఆశారాంకు జీవితఖైదు విధిస్తూ తీర్పునిచ్చింది. కాగా.. జోధ్‌పూర్‌లోని ఆశ్రమంలో ఓ 16 ఏళ్ల బాలికపై అత్యాచారం కేసులోనూ ఆయన దోషిగా తేలారు. ఈ కేసులోనూ ఆయనకు జీవితఖైదు పడింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ–రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోని, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకోని.. తమను మానసికంగా బలహీన పరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. కానీ కాని తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప, మీ అక్రమాలపై, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిందని రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అని తేలింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లం. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం.

# కాంగ్రెస్ అంటేనే కన్నింగ్

**హామీల అమలుకు వంద కొర్రీలు : మాజీ మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్:** కాంగ్రెస్ అంటేనే కన్నింగ్ అని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణలో అర్థ గ్యారెంటీ అమలు, మిగతా గ్యారెంటీలకు అరవై షరతులు అని ఎద్దేవా చేశారు. అబద్ధాల కాంగ్రెస్‌లో అన్ని అరకొర గ్యారంటీలు, అర్ధ సత్యాలే అని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అమలవుతున్నది ఒకే ఒక్క గ్యారంటీ.. అది మోసం అంటూ ఫైరయ్యారు. తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహానికి సంబంధించిన నిరసన సెగ ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయానికి తాకిందని చెప్పారు. రైతు డిక్లరేషన్‌ను ఎలా అమలుచేస్తున్నారో వివరించేందుకు తెలంగాణకు ఎందుకు రావడం లేదని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. రైతు భరోసాపై తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొంటూ ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం గేటుకు గుర్తుతెలియని వ్యక్తులు పోస్టర్లు అంటించారు. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ సందర్భంగా రైతు భరోసాగా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారని, ఇప్పుడు దానిపై కాంగ్రెస్ యూ టర్న్ తీసుకున్నదని పేర్కొన్నారు. 2024లో రైతులకు పెట్టుబడి సాయంగా విడుదల చేసింది గుండు సున్నానే అంటూ రాశారు. ఎకరాకు రూ.12 వేలు ఇస్తామంటూ రూ.15 వేలపై సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారని పోస్టర్లలో తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అంటేనే కన్నింగ్ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

**కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటికొస్తారు: హరీశ్ రావు**

కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్ రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు.
హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ–రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

**9న ఏసీబీ విచారణకు కేటీఆర్ వెళ్తారు**

"ఫార్ములా రేసింగ్ ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠ పెంచాలని కేటీఆర్ ప్రయత్నించారు. రేసింగ్ మా రాష్ట్రంలో నిర్వహించాలంటూ చాలా రాష్ట్రాలు అడిగాయి. ఆ రేసింగ్‌తో రాష్ట్రానికి ఆదాయం వచ్చింది తప్ప.. ఆయన తన సొంత ప్రయోజనాల కోసం ఏమీ చేయలేదు. గ్రీన్ కంపెనీ రాష్ట్రంలో ఎలాంటి కాంట్రాక్టులు పొందలేదు. ఆ సంస్థకు గత ప్రభుత్వం తరఫున ఎలాంటి లబ్ధి జరగలేదు. హైకోర్టు తీర్పుపై కాంగ్రెస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. కేటీఆర్ దోషిగా తేలి శిక్ష పడినట్లు ప్రచారం చేస్తున్నారు. ఈ కేసులో తప్పు జరిగిందని చెప్పి కోర్టు శిక్ష ఏమీ వేయలేదు. విచారణ చేయవచ్చని మాత్రమే హైకోర్టు చెప్పింది. న్యాయస్థానాలపై మాకు గౌరవం ఉంది. విచారణకు సహకరిస్తాం. ఇప్పటికే విచారణ కోసం కేటీఆర్ ఏసీబీ కార్యాలయానికి కూడా వెళ్లారు. ఈ నెల 9న విచారణకు హాజరవుతారు.

**రూపాయి అవినీతి కూడా జరగలేదు : పువ్వాడ అజయ్**

ఫార్ములా ఈ–రేసు వ్యవహారంలో రూపాయి అవినీతి కూడా జరగలేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. ఈ కేసులో న్యాయపరంగా పోరాడతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటం చేయాలని కేటీఆర్ ఆదేశించినట్లు పేర్కొన్నారు.

**కెటిఆర్‌కు ఇడి మరోమారు నోటీసులు**
**16న విచారణకు రావాలని ఆదేశం**

**హైదరాబాద్:** ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నెల 16న విచారణకు రావాలని కేటీఆర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. వాస్తవానికి ఈడీ ఎదుట కేటీఆర్ మంగళవారమే హాజరు కావాల్సి ఉంది. అయితే, ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని ఇప్పటికే హైకోర్టులో వేసిన కేసులో తీర్పు రిజర్వ్‌లో ఉందని తెలిపారు. హైకోర్టుపైనున్న గౌరవంతో.. తీర్పును వెలువరించేంత వరకు ఈ అంశంలో తనకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఈడీకి కేటీఆర్ సమాధానం పంపారు.
అయితే ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ క్రమంలో ఈడీ తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసి 16న విచారణకు రావాలని కేటీఆర్‌ను ఆదేశించింది. హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. కాగా, క్వాష్ పిటన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నందీనగర్‌లోని కేటీఆర్ నివాసానికి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.

**కేబినేట్ అనుమతులు లేకుండా భారీగా నగదు బదిలీ**

హైదరాబాద్: ఫార్ములా ఈ కార్ రేసు కేసులో వేగంగా పరిణామాలు మారుతున్నాయి. హైకోర్టు కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తీర్పు వెలువడిన వెంటనే, ఏసీబీ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో కీలకంగా వ్యవహరిస్తున్న గ్రీన్‌కో సంస్థ , దాని అనుబంధ సంస్థల కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్, మచిలీపట్నం కార్యాలయాల్లో సోదాలు సాగాయి. నిందితుల ఇళ్లపై సోదాలు చేపట్టేందుకు కోర్టు నుండి సెర్చ్ వారెంట్‌ను కూడా పొందింది. అయితే.. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఆర్డర్ కాపీ సిద్ధమైంది. ఈ ఆర్డర్ కాపీలో జడ్జి లక్ష్మణ్ సంచలన అంశాలు ప్రస్తావించారు. హెచ్ఎండిఏ పరిధికి మించి డబ్బు బదిలీ జరిగిందని హైకోర్టు వెల్లడించింది.. కేబినెట్ ఆమోదం లేని




లావాదేవీలపై విచారణ జరగాలని హైకోర్టు సూచించింది. కేటీఆర్ ఆదేశాలతోనే చెల్లింపులు జరిగాయని అంటున్నారని, చెల్లింపులతో ఎవరు లబ్ది పొందారో తెలియాలని హైకోర్టు అభిప్రాయపడింది. ఫార్ములా ఈ–రేస్ కేసు విచారణకు తగిన సమయం ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసుపై ఏసీబీ ఆధారాలు సేకరించాలని, ఫార్ములా ఈ–రేస్ కేసులో మేం ఇప్పుడే జోక్యం చేసుకోమని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. ఈ–రేస్ వ్యవహారంలో ఏం జరిగిందో దర్యాప్తులో తేలుతుందని, ఈ తీర్పు కేటీఆర్ క్వాష్ పిటిషన్‌కు మాత్రమే వర్తిస్తుందని హైకోర్టు వెల్లడించింది.ఫార్ములా ఈ–రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. 'అధికారాన్ని దుర్వినియోగం చేశారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. హెచ్ఎండీఏ ఖాతాలోని డబ్బును నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర ఖజానాకు నష్టం చేకూర్చి ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలకు లబ్ధి చేకూర్చారని అభియోగాలున్నాయి. ఆరోపణల మేరకు ఏసీబీ అధికారులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పురపాలక మంత్రిగా ఉన్న కేటీఆర్ హెచ్ఎండీఏ నిధులను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులకు మంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి బాధ్యుడిగా ఉండాలి. ఉత్తమ పరిపాలన అందించే బాధ్యత మంత్రులపైనే ఉంటుంది' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ఉత్తర్వులను హైకోర్టు ఉదహరించింది. కాగా.. ఫార్ములా ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పు అనంతరం వేగంగా పరిణామాలు మారిపోయాయి. హైకోర్టు తీర్పుపై ఓవైపు బీఆర్ఎస్ వర్గాల్లో ఆందోళన నెలకొంది. హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టుకు వెళ్లే యోచనలో కేటీఆర్ ఉన్నట్లు సమాచారం. మరోవైపు సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక పిటిషన్‌ను దాఖలు చేసింది. తమ వాదనలు వినకుండా కేటీఆర్ పిటీషన్‌పై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దంటూ సర్కార్ కేవియట్ దాఖలు చేసింది. దీంతో కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించినప్పటికీ వెంటనే మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వ వాదనలు విన్న తర్వాతే సుప్రీం కోర్టు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించి కేటీఆర్‌కు ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈనెల 16న విచారణకు రావాల్సిందిగా ఈడీ నోటీసుల్లో పేర్కొంది. ఈ క్రమంలో ఈడీ విచారణకు కేటీఆర్ హాజరవుతారా లేదా అనే ఉత్కంఠ నెలకొంది. అటు హైకోర్టు తీర్పు తర్వాత ఏసీబీ అధికారులు సమావేశమయ్యారు. తీర్పు నేపథ్యంలో తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధికారులు చర్చించారు. సర్చ్ వారెంట్ కోసం కోర్టు నుంచి ఏసీబీ అనుమతి పొందింది. కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిపై సోదాలకు కోర్టు సర్చ్ వారెంట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఏ క్షణంలోనైనా కేటీఆర్ ఇంటికి ఏసీబీ అధికారులు చేరుకోనున్నారు.

**ఎదురు దెబ్బల నుంచి బలంగా పుంజుకుంటా**

హైదరాబాద్,: ఫార్ములా ఈ కేసుకు సంబంధించి ఏసీబీ కేసుపై కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కూడా ఎత్తివేయడంతో ఏ క్షణమైనా కేటీఆర్ అరెస్ట్ పక్కా అంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలపై ఎక్స్ వేదికగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ ఎదురు దెబ్బల నుంచి బలంగా పుంజుకుంటామని అన్నారు. అబద్దాలు తనను దెబ్బతీయలేవన్నారు. కుట్రలతో తన నోరు మూయించలేరని.. ఇవాల్టి అడ్డంకులే రేపటి విజయానికి సోపానాలు అని ట్వీట్ చేశారు. న్యాయం కోసం పోరాటం సాగిస్తామని.. త్వరలోనే ప్రపంచానికి వాస్తవాలు తెలుస్తాయని మాజీ మంత్రి అన్నారు. 'నా పునరాగమనం ఎదురుదెబ్బ కంటే బలంగా ఉంటుంది. అబద్ధాలు నన్ను విచ్ఛిన్నం చేయవు. నీ మాటలు నన్ను తగ్గించవు. మీ చర్యలు నా దృష్టిని మరుగుపరచవు. కోపోద్రిక్తత నన్ను నిశ్శబ్దం చేయదు! నేటి అడ్డంకులు రేపటి విజయానికి దారి తీస్తాయి.. సత్యం కాలంతో పాటు ప్రకాశిస్తుంది! నాకు మన న్యాయవ్యవస్థపై గౌరవం ఉంది. న్యాయం గెలుస్తుందని నా అచంచలమైన నమ్మకం. సత్యం కోసం నా పోరాటం కొనసాగుతుంది, త్వరలో ప్రపంచం కూడా దానికి సాక్ష్యమివ్వనుంది' అంటూ ఎక్స్‌లో కేటీఆర్ పోస్టు చేశారు. కేటీఆర్ చేసిన ఈ ట్వీట్ ఆసక్తికరంగా మారింది. జైలుకు వెళ్ళటానికి కేటీఆర్ మానసికంగా సిద్ధమయ్యారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన**
**ఏం జరుగుతుందనే ఆరా**

హైదరాబాద్: హైకోర్టు కేటీఆర్ క్వాష్ పిటిషన్ కొట్టివేయడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. కేటీఆర్ అరెస్ట్‌పై స్టేను సైతం ఎత్తివేయడంతో టెన్షన్ పెరిగింది. దీంతో నంది నగర్ నివాసంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలతో కేటీఆర్ భేటీ అయ్యారు. మాజీ మంత్రి లీగల్ టీమ్స్‌తో సంప్రదింపులు జరుపుతున్నారు. హై కోర్టు ఫుల్ బెంచ్‌కు వెళ్లాలా సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే దానిపై సమాలోచనలు చేస్తున్నారు. ఇప్పుడు ఏసీబీ ఏ నిర్ణయం తీసుకుంటుందనే దానిపై బీఆర్ఎస్‌లో ఉత్కంఠ నెలకొంది. ఒకవేళ అరెస్ట్ చేస్తే ఇప్పటికిప్పుడు ఏమి చేయాలి అనే అంశంపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఫార్ములా ఈ–రేసు కేసును అటు ఏసీబీ, ఇటు ఈడీ విచారిస్తున్నాయి. విచారణకు హాజరు కావాలని ఈడీ మాజీ మంత్రికి తెలిపింది. జనవరి 7న తమ ఎదుట హాజరుకావాలని ఈడీ ఇప్పటికే కేటీఆర్‌కు నోటీసు ఇచ్చింది. మంగళవారం తీర్పు వెలువరించనున్న నేపథ్యంలో తనకు సమయం ఇవ్వాలని ఈడీని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఈడీకి కేటీఆర్ మెయిల్ పంపారు. హైకోర్టుపై ఉన్న గౌరవంతో.. తీర్పు వచ్చేంత వరకు సమయం ఇవ్వాలని విన్నవించారు. అయితే కేటీఆర్ విజ్ఞప్తిపై ఈడీ అధికారులు స్పందించారు. విచారణకు మరో తేదీని ప్రకటిస్తామని వెల్లడించారు. తీర్పు వెలువడిన నేపథ్యంలో ఈడీ తదుపరి చర్యలపై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి సోమవారం నోటీసులిచ్చారు. ఈ నెల 9న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్‌కు హైకోర్టు షాక్**

హైదరాబాద్: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఫార్ములా ఈ–రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. గత నెల 31న ఇరువైపుల వాదనలు ముగించిన హైకోర్టు.. మంగళవారం తీర్పు వెలువరించింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఉపసంహరించింది. ఏసీబీ అరెస్ట్ చేయకుండా 10 రోజుల పాటు మధ్యంతర ఉత్తర్వులు పొడిగించాలన్న కేటీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించింది. ఉన్నత న్యాయస్థానం తీర్పుపై కేటీఆర్ తన న్యాయవాదులతో చర్చిస్తున్నారు. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ–రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనను కూడా వినాలని ముందస్తుగానే పిటిషన్ వేసింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా – ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ – కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం ప్రశ్నించారు. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని కోర్టుకు తెలిపారు. నగదు బదిలీలో కేటీఆర్ ఎక్కడా లబ్దిపొందలేదని, అవినీతి జరిగినట్లు కూడా ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా పేర్కొనలేదని తెలిపారు. ఫార్మూలా–ఈ కార్ల రేసు నిర్వహణపై జరిగిన ఒప్పందంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, ఫార్ములా –ఈ ఆపరేషన్స్ సంస్థ సంతకాలు చేశాయని ఆయన వాదించారు. పురపాలక శాఖకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన కేటీఆర్‌ను ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా చేర్చడం తగదన్నారు. ఈ మేరకు పలు హైకోర్టు తీర్పులను సిద్దార్థ్ దవే ప్రస్తావిస్తూ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరారు. ఈ కేసులో ఏసిబి వాదనలు పరిగణలోకి తీసుకున్న హైకోర్టు కొద్దిసేపటిక్రితమే కెటిఆర్ క్వాష్ పిటిషన్ ను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది. కాగా, సోమవారం ఏసిబి విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. కెటిఆర్ దుమ్మా కొట్టిన సంగతి తెలిసిందే. తన లాయర్ ను ఏసిబి కార్యాలయంలోకి అనుమతించక
పోవడంతో ఆయన విచారణకు హాజరవ్వకుండానే తిరిగి వెళ్లిపోయారు. దీంతో విచారణకు హాజరవ్వాలని మరోసారి ఎసిబి అధికారులు కెటిఆర్ కు నోటీసులు ఇచ్చింది.మరోవైపు, ఇదే కేసులో ఇవాళ ఈడీ విచారణ పిలవగా.. తనకు సమయం కావాలని కెటిఆర్ కోరారు. దీంతో ఆయనకు కొంత సమయం ఇస్తున్నట్లు తెలిపింది.

**ఫార్ములా ఈ కార్ రేసు కేసు కీలక మలుపు**
**సుప్రీంలో ప్రభుత్వం కేవియట్ పిటిషన్**
**కెటిఆర్‌కు ముందే పిటిషన్ దాఖలు చేయడంతో ఖంగు**

హైదరాబాద్: ఫార్ములా ఈ కార్ రేసు కేసు కీలక మలుపు తిరిగింది. సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం కెవియేట్ పిటిషన్ దాఖలు చేసింది
. ఫార్ములా ఈ కేసులో ఒకవేళ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనను కూడా వినాలని సుప్రీంకోర్టును రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు గానే ఆశ్రయించింది.
ఫార్ములా?ఈ కార్ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ వాదనలతో న్యాయస్థానం
ఏకీభవించింది. అరెస్ట్ చేయొద్దంటూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులును కూడా హైకోర్టు ఎత్తివేసింది. ఏసీబీ దర్యాప్తులో తాము జోక్యం చేసుకోలేమని
కేటీఆర్ తరపు న్యాయవాదికి హైకోర్టు స్పష్టం చేసింది. చట్ట ప్రకారం నడుచుకోవాలని సూచించింది. అందరికి 'రూల్ ఆఫ్ లా' వర్తిస్తుందని కేటీఆర్ క్వాష్ పిటిషన్ కొట్టివేసిన సందర్భంగా తెలంగాణ హైకోర్టు గుర్తుచేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫార్ములా ఈ రేస్ నిర్వహణ కోసం రూ.55 కోట్లు విదేశీ కంపెనీలకు చెల్లించారు. అయితే అప్పట్లో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ నిధులను విదేశీ సంస్థలకు మళ్లించారనే
ఆరోపణలు ఉన్నాయి. ఆ
సమయంలో మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ ఉన్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు లేఖ రాసింది.

వేగుచుక్క

# కాంగ్రెస్ ది "రౌడీ పాలన"

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ.**

**బీజేపీ రాష్ట్ర కార్యాలయం మీద యూత్ కాంగ్రెస్ దాడి పై ఆగ్రహం.**



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 7:**

కాంగ్రెస్ ది ప్రజా పాలన కాదు "రౌడీ పాలన" అనిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయం మీద యూత్ కాంగ్రెస్ దాడి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం దాడిని ఖండిస్తూ, ఎమ్మెల్యే ఒక ప్రకటనలో విడుదల చేశారు.తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, రౌడీల్లా వ్యవహరిస్తూ రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన కాంగ్రెస్ పార్టీ తన తీరును వెంటనే మార్చుకోవాల్సిన అవసరం ఉందని, ఈ రకమైన హింసతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తూ, అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ తమ నిరాధారమైన ఆరోపణలకు భౌతిక దాడులను జోడించడం అత్యంత దిగజారిన రాజకీయ పద్ధతి అని అన్నారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై కుట్రపూరిత దాడిని ప్రోత్సహించినందుకు ముఖ్యమంత్రి భారతీయ జనతా పార్టీకి భహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.
కాంగ్రెస్ చెప్పుకునే ఇందిరమ్మ పాలన.. ప్రజా పాలన ఇదేనా అని ప్రశ్నించారు. ఇది ప్రజా పాలన కాదు రౌడీల పాలన అని ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీకి ఇది ఒక గంభీర హెచ్చరిక, బీజేపీ కార్యకర్తలు శాంతికి, ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్నా, మా సహనాన్ని అసమర్థతగా భావించొద్దని, ఇటువంటి చర్యలు పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉండాలన్నారు.

# ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం.




**మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. కిరణ్ కుమార్.**

**రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 7:**

భద్రత నియమాలు పాటించి, ప్రమాదాల నివారణకు కలిసికట్టుగా కృషి చేద్దాం అని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా ముబారక్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు రోడ్డు భద్రతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు భవిష్యత్తులో ట్రాఫిక్ నిబంధనలను పాటించి, వ్యక్తిగతంగా వారి ప్రాణాలను కాపాడుకుంటూ కుటుంబానికి దేశానికి బలం చేకూర్చాలని తెలిపారు. వాహనదారులందరూ హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని తద్వారా ప్రమాదాల నివారణను చేపట్టి ప్రాణ నష్టాన్ని అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఐ రాహుల్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇరిగినేని హనుమంతరావు, ఉపాధ్యాయులు రవి, సత్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దేశంలోని ఉత్తమమైన మార్కెట్ యార్డ్ గా తీర్చిదిద్దుతాం.



**ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 7:**

దేశంలోని ఉత్తమమైన మార్కెట్ యార్డ్ గా నిజామాబాద్ మార్కెట్ యార్డును నెలకొల్పే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సుదర్శన్ రెడ్డితో పాటు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ముప్ప గంగారెడ్డి తో సహా పలువురు కాంగ్రెస్ నేతలు, వ్యవసాయ మార్కెట్ అధికారులు మార్కెట్ యార్డులో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకువస్తే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామ న్నారు. అతిగా ఆశపడి పూర్తిగా ఎండని పసుపును మార్కెట్ యార్డ్ కు తరలించవద్దని రైతులకు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సూచించారు. దేశంలోనే ప్రముఖమైన మార్కెట్ యార్డుగా పేరొందిన నిజామాబాద్ మార్కెట్ యార్డ్ కు ఈ నామ్ పేరు వచ్చిందని, ఇక్కడ రైతులు వారు పండించిన ధాన్యాన్ని విక్రయిస్తే అధిక లాభాలతో పాటు వ్యవసాయం పట్ల ఆసక్తి పెరుగుతుం దన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, ఐ సి డి సి ఎం ఎస్ చైర్మన్ తారచంద్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్

**హైదరాబాద్:** దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచెస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీకి అంత నగదు ఎలా వచ్చిందంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకో లేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు.
కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని కావాలని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు. అయితే ఏది బయట పడినా.. అందులో ఆ కుటుంబం పాత్ర మాత్రం ఉంటుందన్నారు. ఇక ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు అన్ని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అడిగితేనే వేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా అంశాలపై సైతం విచారణ జరపాలని వారు కోరారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలో వాళ్లు తప్పులు చేశారని.. కాబట్టే అన్ని బయటపడుతోన్నాయని చెప్పారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే.. కల్వకుంట్ల కవిత ముందు ఉన్నారని గుర్తు చేశారు.

# న్యూ ఇయర్ ఆఫర్..

## రూ.277కే 60 రోజుల వ్యాలిడిటీ, 120జీబీ డేటా.. ఆలోపు రీఛార్జ్ చేసుకుంటేనే..!




మొబైల్ వినియోగదారులకు కొత్త సంవత్సరం వేళ కంపెనీలు సరికొత్త ఆఫర్లు అందిస్తున్నాయి. అయితే, రీఛార్జ్ ధరలు ఎక్కువగా ఉండడంతో చాలా మంది ఇతర టెలికాం నెట్‌వర్క్ మారాలనుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా అదే జరుగుతోంది. ఇలాంటి పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ సరికొత్త రీఛార్జ్ ప్లాన్లు తీసుకొస్తోంది. ఈ నూతన సంవత్సరం సందర్భంగా తమ నెట్‌వర్క్ యూజర్లకు ఓ బంపర్ ఆఫర్ తీసుకొచ్చింది. నెలకే రూ.300 పైన వసూలు చేస్తున్న ఈ రోజుల్లో కేవలం రూ.277కే 60 రోజుల వ్యాలిటీడీ ప్యాక్ తీసుకొచ్చింది.రూ.277తో రీఛార్జ్ చేసుకుంటే అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్ రావడంతో పాటు 120 జీబీ హై స్పీడ్ డేటా లభిస్తుంది. ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకున్న వారు రోజుకు గరిష్ఠంగా 2జీబీ డేటా వినియోగించుకోవచ్చు. అంటే 60 రోజులకు 120 జీబీ వస్తుంది. అయితే, ఈ ఆఫర్ జనవరి 16, 2025 వరకే అందుబాటులో ఉంటుంది. ఆలోపు రీఛార్జ్ చేసుకున్న వారికి మాత్రమే ఈ ప్లాన్ వర్తిస్తుంది. ఆ తర్వాత అందుబాటులో ఉండకపోవచ్చు. న్యూ ఇయర్ సందర్భంగా ఈ ప్రత్యేక ప్లాన్ తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్ వేదికగా ఓ ట్వీట్ చేసింది బీఎస్ఎన్ఎల్.ఎక్కువ డేటాతో ఈ పండగల సీజన్ మరింత సంతోషకరంగా మారనుంది. రూ. 277తో రీఛార్జ్ చేసుకుని 120జీబీ పొందండి. 60 రోజుల వ్యాలిడిటీ ఉంటుంది. ఈ ఆఫర్ జనవరి 16, 2025 వరకు అందుబాటులో ఉంటుంది' అని బీఎస్ఎన్ఎల్ పేర్కొంది. రోజు వారీ డేటా పరిమితి ముగిసిన తర్వాత 40కేబీపీఎస్‌కి డేటా స్పీడ్ తగ్గించబడుతుందని తెలిపింది.రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు కొద్ది రోజుల క్రితమే రీఛార్జ్ ప్లాన్ల ధరలను భారీగా పెంచేశాయి. దీంతో చాలా మంది బీఎస్ఎన్ఎల్‌కి మారుతున్నారు. ప్రతి నెలా ప్రభుత్వ నెట్‌వర్క్‌కి మారుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. అయితే, ఇప్పటికీ 5జీ కేటగిరీలో జియోనే కస్టమర్లను ఆకర్షించడంలో టాప్‌లో కొనసాగుతోంది. బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ సరిగా రావట్లేదని, డేటా స్పీడ్ చాలా స్లోగా ఉందనే ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ క్రమంలో కస్టమర్లను ఆకర్షించేందుకు కొత్త కొత్త ప్లాన్లు తీసుకొస్తోంది.

# డబ్బులు ఎప్పుడెప్పుడు విత్ డ్రా చేసుకోవచ్చు. అంటే.....

మీకు పీఎఫ్ అకౌంట్ ఉందా? మరి అసలు పీఎఫ్ డబ్బులు ఎలా వస్తాయి.. ఎంతొస్తాయి.. వడ్డీ ఎంత.. ఎప్పుడెప్పుడు డబ్బులు తీసుకోవచ్చు.. ఎంతొస్తాయి. ఇలా క్లారిటీ ఉందా.? పీఎఫ్ గురించి అన్ని వివరాలు తెలుసుకోవాలి. అన్నింటిపై అవగాహన పెంచుకోవాలి. సంఘటిత రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పీఎఫ్ ఖాతా ఉంటుంది. దీనిని ఈపీఎఫ్ఓ నిర్వహిస్తుంటుంది. కంపెనీ ప్రతి నెలా మీ జీతంలో నుంచి 12 శాతం పీఎఫ్ అకౌంట్లో వేస్తుంది. కంపెనీ కూడా ఇంతే మొత్తం యాడ్ చేయాలి. ఇందులో పీఎఫ్ అకౌంట్లోకి 3 శాతానికిపైగా వెళ్తుంది. మరో 8 శాతానికిపైగా ఈపీఎస్ అకౌంట్లో యాడ్ అవుతుంది. ఇక ప్రతి ఆర్థిక సంవత్సరం చివర్లో.. పీఎఫ్ నిధులపై కేంద్రం వడ్డీ అందిస్తుంది. ప్రస్తుతం 8.25 శాతం వడ్డీ వస్తుంది.ఈపీఎఫ్‌లో జమవుతున్న నగదు మొత్తం.. రిటైర్మెంట్ కోసం ఉద్దేశించిందే అయినప్పటికీ చందాదారులు కొన్ని సందర్భాల్లో పూర్తిగా లేదా పాక్షికంగా నగదు విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పిస్తోంది. వైద్య చికిత్సలు, ఇంటి రెనోవేషన్, వివాహం, చదువులు వంటి సందర్భాల్లో ఈ నిధుల నుంచి డబ్బులు తీసుకోవచ్చు. దీని గురించి చూద్దాం. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవచ్చు.ఆన్‌లైన్ విత్‌డ్రా కోసం మీ దగ్గర యూఏఎన్ నంబర్, పాస్‌వర్డ్ ఉండాలి. ఇది యాక్టివేషన్లో ఉండాలి. కేవైసీ పూర్తి చేసి ఉండాలి. ఇ- నామినేషన్ ఫైల్ చేసి ఉండాలి. మొబైల్ నంబర్ కూడా అప్డేట్‌లో ఉండాలి. ఆధార్ సీడింగ్ పూర్తి చేసి ఉండాలి. ఇవన్నీ కచ్చితంగా ఉంటేనే.. విత్‌డ్రా కుదురుతుంది. ఆఫ్‌లైన్‌లో అయితే నేరుగా




ఈపీఎఫ్ఓ కార్యాలయానికి వెళ్లి ఫారం నింపి.. రిలేటెడ్ డాక్యుమెంట్స్ సమర్పించి సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.
ఉద్యోగం నుంచి రిటైర్ అయినప్పుడు.. రెండు నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం నిరుద్యోగిగా ఉన్నప్పుడు పూర్తి మొత్తం విత్‌డ్రా చేసుకోవచ్చు. రిటైర్మెంట్ కంటే ముందే ఉద్యోగి మరణిస్తే.. కుటుంబసభ్యులు పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవచ్చు.ఉద్యోగి తన లేదా తన కుటుంబ సభ్యుల పెళ్లి సందర్భాల్లో లేదా పిల్లల విద్య కోసం పీఎఫ్ బ్యాలెన్స్ నుంచి 50 శాతం వరకు నగదు తీసుకోవచ్చు. ఇంకా ఇంటి స్థలం కొనుగోలు లేదా ఇంటి నిర్మాణం కోసం, హోం లోన్ పేమెంట్స్ కోసం, రిపెయిర్ కోసం పరిమితి మేరకు పీఎఫ్ డబ్బులు తీసుకోవచ్చు. వీటిని కూడా ఇటీవల ఈపీఎఫ్ఓ .. ఆటో సెటిల్మెంట్ పరిధిలోకి తీసుకొచ్చింది. అంటే త్వరగానే క్లెయిమ్ సెటిల్ అవుతుందన్నమాట. ఇక పీఎఫ్ విత్‌డ్రా కోసం అడ్రస్ ప్రూఫ్, పీఎఫ్ అకౌంట్ నంబర్, పీఎఫ్ జాయినింగ్ డేట్, ఫారం- 19, బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్, రిటైర్మెంట్ డేట్, క్యాన్సిల్డ్ చెక్, ఫారం- 31, పాన్ కార్డు వంటివి అవసరం పడతాయి.


## జియో, ఎల్‌జీ, ఫ్లిప్‌కార్ట్.. 2025లోనూ బిగ్

# ఐపీఓల సందడి!


స్టాక్ మార్కెట్‌లో ఈ ఏడాది అనేక పబ్లిక్ ఇష్యూలు సందడి చేశాయి. ఏడాది మొదలుకొని.. క్యాలెండర్ సంవత్సరం చివరి వారం వరకు చిన్నా, పెద్దా ఐపీఓలు వస్తూనే ఉన్నాయి. ఇలా ఐపీఓల ద్వారా కంపెనీలు సమీకరించిన మొత్తం రూ.1.62 లక్షల కోట్ల పైనే. వీటికి క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్స్ , రైట్స్ ఇష్యూలు అదనం. ఇవన్నీ కలుపుకొంటే ఈ ఏడాది ఈక్విటీ మార్కెట్‌ల నుంచి కంపెనీలు సమీకరించిన మొత్తం అక్షరాలా రూ.3 లక్షల కోట్లు దాటింది. ఈ ఒరవడి వచ్చే ఏడాదీ కొనసాగొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. పేరు మోసిన కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి.2024లో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్, స్విగ్గీ, ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ, ఓలా ఎలక్ట్రిక్ కంపెనీనీలు మార్కెట్ నుంచి నిధులు సమీకరిం చాయి. దాదాపు 90 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వచ్చా యి. ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ హ్యుందాయ్ మోటా ర్స్ రూ.27,870 కోట్ల ఐపీఓ ఈ ఏడాది అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా నిలిచింది. 2022లో వచ్చిన ఎల్ఐసీ ఐపీఓను (రూ.20,557 కోట్లు) దాటేసి అతిపెద్ద ఐపీఓ రికార్డును నెలకొల్పింది. వచ్చే ఏడాది ఈ రికార్డ్ అధిగమించే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.2025లో పేరు మోసిన కంపెనీలు ఐపీఓకు రానున్నాయి. అందులో దక్షిణ కొరియా కు చెందిన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా విభాగం ఒకటి. 15 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో ఐపీఓకు రానున్నట్లు సమాచా రం.వాల్ మార్ట్‌కు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ సైతం వచ్చే ఏడాది ఐపీఓకు వచ్చే అవకాశం ఉంది.
ఇందులో భాగంగా తన హోల్డింగ్ కంపెనీని సింగపూర్ నుంచి భారత్‌కు తరలించేందుకు సన్నాహాలు మొదలుపెట్టింది. మణప్పురం ఫైనాన్స్, ముత్తూట్ ఫైనాన్స్, బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్, కెనరా బ్యాంక్, గ్రీవ్స్ కాటన్‌కు చెందిన అనుబంధ సంస్థలు కూడా 2025లో ఐపీఓకు రానున్నాయి.

# అదానీ నుంచి రూ.450 కోట్ల ఆర్డర్.. దూసుకెళ్లిన స్టాక్.. లక్ష పెడితే రూ.2.27 లక్షలు!

మిడ్ క్యాప్ కేటగిరి డిఫెన్స్ సెక్టార్ కంపెనీ కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ కీలక ప్రకటన చేసింది. తమకు కొత్త ఆర్డర్ లభించినట్లు ప్రకటించిన క్రమంలో ఈ షేరు ధర శుక్రవారంతో ముగిసిన స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్‌లో 5 శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్ కొట్టింది. దేశంలోని అతిపెద్ద వ్యాపార సంస్థల్లో ఒకటైన అదానీ గ్రూప్ నుంచి భారీ ఆర్డర్ వచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఈ క్రమంలో ఈ షేరు ధరలో భారీ ర్యాలీ కనిపించింది. ఈ స్టాక్ కొనుగోలు చేసేందుకు మదుపరులు ఎగబడ్డారు. మరోవైపు ఈ షేరు గత ఏడాదిలో 127 శాతం లాభాన్ని అందించి మల్టీబ్యాగర్ స్టాక్ గా నిలిచింది.కొచ్చిన్ షిప్ యార్డ్ కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్ (పీఎస్యూ) కంపెనీ.అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ అనుబంధ సంస్థ ఓషన్ స్పార్కిల్ లిమిటెడ్ నుంచి ఎనిమిది 70 బొల్లార్డ్ పుల్ ఏఎస్డీ టగ్‌లు



అందించేందుకు కొచ్చిన్ షిప్ యార్డ్ అనుబంధ సంస్థ ఉడిపి కొచ్చిన్ షిప్ యార్డ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ విలువ రూ.450 కోట్లుగా ఉంటుందని తెలిపింది. ఇప్పటికే మూడు 70%u% బొల్లార్డ్ పుల్ ఏఎస్డీ టగ్‌ల ఆర్డర్ ఉడిపి కొచ్చిన్ షిప్ యార్డ్‌కి ఇచ్చింది. ప్రస్తుతం అవి కన్స్ట్రక్షన్‌లో ఉన్నాయి. మరోవైపు కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ ఇచ్చింది ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ ఆంటిక్యూ రీసెర్చ్. దీనిలో భాగంగా కొత్త టార్గెట్ రూ. 1627 అందిస్తున్నట్లు బ్రోకరేజ్ సూచించింది.
స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్ (శుక్రవారం) రోజున కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ షేరు 5 శాతానికిపైగా లాభపడి అప్పర్ సర్క్యూట్ రూ. 1539.05 తాకింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 2979.45 వద్ద ఉండగా.. 52 వారాల కనిష్ఠ ధర రూ. 611.28 వద్ద ఉంది. గత వారంలో ఈ షేరు 2 శాతం నష్టపోగా.. గత నెల రోజుల్లో ఈ షేరు 2 శాతం పడిపోయింది. గత ఆరు నెలల్లో 32 శాతం నష్టపోయింది. ఇక గత ఏడాది కాలంలో 127 శాతం లాభపడింది. ఏడాది క్రితం ఇందులో రూ.1 లక్ష
పెట్టి షేర్లు కొనుగోలు చేసిన వారికి రూ.2.27 లక్షలు అందించింది.
గత ఐదేళ్లలో 673 శాతం లాభాన్ని అందించింది. లక్ష పెట్టిన వారికి
రూ.7.73 లక్షలు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 40,490 కోట్లుగా ఉంది.దేశంలో నౌకలు తయారు చేసే అతిపెద్ద కంపెనీగా కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ ఉంది. ఈ కంపెనీ ఇండియన్ నేవీ కోసం యుద్ధ నౌకలను తయారు చేస్తుంటుంది. డబుల్ హల్డ్ ఆయిల్ ట్యాంకర్స్ తయారు చేస్తోంది. ఈ కంపెనీని ఏప్రిల్ 29, 1972 సంవత్సరంలో ప్రారంభించారు.



# అల్లు అర్జున్‌కు పోలీసుల నోటీసులు..

పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ఆ బాలుడు ఇంకా సికింద్రాబాద్‌లోని కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ కేసులో అరెస్ట్ అయి, బెయిల్ మీద బయటకొచ్చిన సినిమా హీరో అల్లు అర్జున్ ఆదివారం బాలుణ్ని పరామర్శించాలని భావించారు. రాంగోపాల్‌పేట పోలీసులు నోటీసులు ఇచ్చేందుకు అల్లు అర్జున్ ఇంటికి వెళ్లారు. సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. బెయిల్ షరతుల మేరకు అల్లు అర్జున్ ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీసు స్టేషన్లో సంతకం చేసి రావాల్సి ఉంటుంది. ఆ తర్వాత సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతోన్న శ్రీతేజ్‌ను పరామర్శించాలని భావించారట. కానీ ఈలోపే రాంగోపాల్‌పేట్ పోలీసులు అల్లు అర్జున్‌కు నోటీసులు జారీ చేశారు. కిమ్స్‌లో శ్రీతేజ్‌ను పరామర్శించే విషయమై పునరాలోచించుకోవాలని ఈ నోటీసులో పేర్కొన్నారు. పరామర్శకు వస్తే తమ సూచనలు పాటించా లని నోటీసులో పేర్కొన్నారు. అయితే ఈ నోటీసును అల్లు అర్జున్ తిరస్కరించారని మీడియాలో కథనాలు వచ్చాయి.

అల్లు అర్జున్‌కు ఇవ్వడం కోసం రాంగోపాల్‌పేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ పేరిట రూపొందించిన ఈ నోటీసు కాపీ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. క్లెయిమ్‌లో పేర్కొన్న యూజర్లు పోస్టు చేసింది ఒరిజినల్ కాపీయేనా..? లేదంటే నకిలీనా? అని తెలుసుకోవడా నికి సజగ్ టీమ్ ప్రయత్నించింది. అల్లు అర్జున్‌కు రాంగోపాల్‌పేట పోలీసు లు ఇచ్చిన నోటీసుల పేరిట సోషల్ మీడియాలో కనిపించిన అన్ని పోస్టులను గమనించగా.. ప్రతి దాంట్లోనూ డిపార్ట్‌మెంట్ స్పెల్లింగ్ తప్పుగా కనిపించడం తోపాటు తేదీ 05-01-2024 అనే కనిపించింది. మీడియాకు వాట్సాప్ ద్వారా వచ్చిన సందేశా ల్లోనూ ఈ తప్పులు కనిపించాయి. అనుమానం నివృత్తి చేసుకోవడం కోసం.. రాంగోపాల్‌పేట ఎస్‌హెచ్‌వోను సజగ్ టీమ్ ఫోన్ ద్వారా సంప్రదించగా.. చిన్న చిన్న పొరపాట్లు దొర్లిన మాట వాస్తవ మేనన్నారు. త్వరగా నోటీసులు ఇవ్వాలని చెప్పడంతో.. హడావుడిలో మిస్టేక్స్‌ను చూసుకోలేదని చెప్పారు.

# రేయ్ మచ్చా ఏంట్రా ఇక్కడ..



తమిళ హీరో విజయ్ సేతుపతి ఓవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు బిగ్‌బాస్ షో హోస్ట్‌గా కూడా ఇరగదీస్తున్నారు. తొలిసారి ఈ బాధ్యతలు తీసుకున్నా తనదైన మార్క్ చూపించారు విజయ్. ప్రస్తుతం బిగ్‌బాస్ 8వ సీజన్ నడుస్తుంది. అయితే తాజాగా జరిగిన వీకెండ్ ఎపిసోడ్‌లో విజయ్ సేతుపతికి ఓ సర్‌ప్రైజ్ ఇచ్చాడు తన చిన్ననాటి ఫ్రెండ్. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ విషయం ఏంటో చూద్దాం.

హిందీలో మొదలై దక్షిణాది భాషలు అన్నింట్లోకి వచ్చేసింది బిగ్‌బాస్ రియాలిటీ షో. ఇక ఇటీవల బిగ్‌బాస్ తెలుగు సీజన్-8 ముగిసిన సంగతి తెలిసిందే. నిఖిల్ మలియక్కల్ ఈ సీజన్ విజేతగా నిలవగా గౌతమ్ కృష్ణ రన్నరప్ అయ్యాడు. మరోవైపు బిగ్‌బాస్ తమిళ్ కూడా దాదాపు ముగింపు దశకి చేరుకుంది. అక్టోబర్ 6న మొదలైన బిగ్‌బాస్ తమిళ్ సీజన్-8కి మరో రెండు వారాల్లో శుభం కార్డు పడనుంది. ఈ సీజన్ నుంచి అక్కడ హోస్ట్ మారిన సంగతి తెలిసిందే. మొన్నటి వరకూ కమల్ హాసన్ ఈ షోని హోస్ట్ చేయగా ఇప్పుడు మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి షోకి హోస్ట్‌గా చేస్తున్నారు.

మొదటిసారి ఈ బాధ్యతలు చేపట్టినా కూడా విజయ్ సేతుపతి ఆకట్టుకున్నారు. తనదైన కామెడీ టైమింగ్, అమాయకత్వంతో ఆడియన్స్ పల్స్ పట్టుకున్నారు. అయితే తాజాగా జరిగిన వీకెండ్ ఎపిసోడ్‌లో విజయ్ సేతుపతికి ఓ సర్‌ప్రైజ్ ఎదురైంది. స్టేజ్ మీద విజయ్ ఉండగా ఆడియన్స్‌లో తన ఫ్రెండ్‌ని చూసి అవాక్కయ్యారు విజయ్ సేతుపతి.

"రేయ్ జయ్.. నువ్వు ఇక్కడ ఏం చేస్తున్నావురా మచ్చా? వాడు నా క్లాస్ మెట్.. ఎప్పుడొచ్చావురా.. ఒక్క ముక్క కూడా చెప్పలేదు." అంటూ తన ఫ్రెండ్‌ని ఆడియన్స్ గ్యాలరీలో చూసి సర్‌ప్రైజ్ అయ్యారు విజయ్ సేతుపతి. ఏరా ఒక్కడివే వచ్చావా అని విజయ్ అడగ్గానే తన ఫ్రెండ్ ఫ్యామిలీ మొత్తం నిల్చుంది. దీంతో అందరినీ పలకరించి తన ఫ్రెండ్ కుమారుడ్ని ఏం చేస్తున్నావంటూ అడిగి తెలుసుకున్నారు విజయ్. సరే షో అయిపోని మాట్లాడుకుందాం.. చాలా రోజులైపోయింది కదా కలిసి.. చివరిగా గెట్ టుగెథర్‌లోనే కదా కలిశాం అంటూ విజయ్ సేతుపతి మాట్లాడారు .

ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆడియన్స్ గ్యాలరీలో తన ఫ్రెండ్‌ని చూసి విజయ్ ఇలా పలకరించడం గ్రేట్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇంకొంతమంది అయితే తన ఫ్రెండ్‌ని స్టేజ్ మీదకి పిలిచి మాట్లాడాల్సింది అంటూ సలహాలు ఇచ్చారు. ఇలా బిగ్‌బాస్ తమిళ్ సీజన్-8 అయితే సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతుంది. విజయ్ సేతుపతి హోస్ట్‌గా తనదైన ముద్ర వేశారు. ఇక కెరీర్ విషయానికొస్తే ఇటీవలే విడుదల 2 సినిమాతో ఆడియన్స్‌ని పలకరించారు విజయ్. వెట్రిమారన్ దర్శకత్వంలో చేసిన ఈ సినిమాలో మంజు వారియర్ విజయ్ సేతుపతికి జంటగా నటించారు. యాక్టింగ్ పరంగా మంచి మార్కులు అందుకున్న ఈ చిత్రం కమర్షియల్‌గా మాత్రం పెద్ద సక్సెస్ కాలేదు. కానీ నటుడిగా విజయ్‌కి మంచి పేరు తెచ్చింది.



# పూనమ్ కౌర్ ఆరోపణలపై మా స్పందన



పూనమ్ కౌర్ ప్రస్తుతం నెట్టింట్లో వేసిన ట్వీట్ బాగానే వైరల్ అవుతోంది. తాను త్రివిక్రమ్ మీద కంప్లైంట్ ఇస్తే మా అసోసియేషన్ ఇంత వరకు ఏం రియాక్షన్ తీసుకోలేదంటూ విమర్శిస్తూ ట్వీట్ వేసింది పూనమ్ కౌర్. దీనిపై మా కూడా స్పందించినట్టుగా తెలుస్తోంది. ఇంత వరకు లిఖిత పూర్వకంగా ఎలాంటి ఫిర్యాదు తమకు అందలేదని, రికార్డుల్లో కూడా లేదని మా అసోసియేషన్ స్పందించినట్టుగా సమాచారం. పూనమ్ కౌర్ ప్రస్తుతం నెట్టింట్లో మళ్లీ అగ్గా రాజేసింది. త్రివిక్రమ్ మీద తాను కంప్లైంట్ ఇస్తే ఇంత వరకు మా అసోసియేషన్ ఎలాంటి యాక్షన్ తీసుకోలేదని పూనమ్ కౌర్ మండి పడింది. ఇంత వరకు త్రివిక్రమ్‌ను ప్రశ్నించడం గానీ, యాక్షన్ తీసుకోవడం గానీ చేయలేదంటూ మా అసోసియేషన్‌ను పూనమ్ కౌర్ విమర్శించింది. దీనిపై



మా అసోసియేషన్ స్పందించినట్టుగా తెలుస్తోంది. అసలు పూనమ్ కౌర్ గత కొన్నేళ్లుగా సోషల్ మీడియా వేదికగా కొన్ని సార్లు ప్రత్యేక్షంగా, ఇంకొన్ని సార్లు పరోక్షంగా త్రివిక్రమ్ మీద విమర్శలు చేస్తూన్న సంగతి తెలిసిందే.

తాజాగా పూనమ్ కౌర్ మళ్లీ ట్వీట్ వేసింది. పూనమ్ కౌర్ వేసిన ఆ ట్వీట్ పై మా అసోసియేషన్ స్పందించింది. పూనమ్ కౌర్ ట్వీట్‌పై మా కోశాధికారి శివబాలాజీ రియాక్ట్ అయ్యారు. పూనమ్ కౌర్ నుంచి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌కు రాతపూర్వకంగా ఎలాంటి ఫిర్యాదు రాలేదని అన్నాడు. మా టర్మ్ కంటే ముందు కంప్లైంట్ ఇచ్చినట్టు కూడా రికార్డులలో లేదని పేర్కొన్నాడు. పూనమ్ కౌర్ ట్విట్టర్‌లో పెట్టడం వల్ల ఉపయోగం లేదు అని అన్నాడు. మా అసోసియేషన్‌ను కానీ, న్యాయ వ్యవస్థను కానీ ఆశ్రయిస్తేనే న్యాయం జరుగుతుందని చెప్పుకొచ్చాడు. మరి ఈ వ్యాఖ్యలపై పూనమ్ కౌర్ ఎలా రియాక్ట్ అవుతుందో చూడాలి. మా అసోసియేషన్ ఏమో పూనమ్ కౌర్ నుంచి ఎలాంటి కంప్లైంట్స్ రాలేదని చెబుతోంది. కానీ పూనమ్ మాత్రం కంప్లైంట్ ఇచ్చినట్టుగా ఎప్పటినుంచో పేర్కొంటూనే ఉంది. అసలు లోలోపలం ఏం జరుగుతుందో అని నెటిజన్లు మాట్లాడుకుంటున్నారు. మరి పూనమ్ తనకు జరిగిన అన్యాయం ఏంటో? త్రివిక్రమ్ చేసిన మోసం ఏంటో ? అసలు మ్యాటర్ ఏంటో మీడియా ముఖంగా బయట పెడుతుందా? లేదా? అన్నది చూడాలి. జల్సా టైంలోనే వ్యవహారం చెడిందని నెటిజన్లు కామెంట్లు చేస్తే.. తాను ఎప్పుడూ ఎవ్వరినీ అవకాశాలు అడగలేదని పూనమ్ గతంలోనే క్లారిటీ ఇచ్చింది. మరి పూనమ్ కౌర్, త్రివిక్రమ్ మధ్య ఎప్పుడు చెడింది? అసలు విషయం ఏంటి? అన్నది ఎప్పుడు తెలుస్తుందో.. కాలమే సమాధానం చెప్పాలి.

# సాయి పల్లవి శివతాండవం..



దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ పాటలో సాయి పల్లవి డాన్స్ చూస్తూనే ఉండి పోవాలి అనిపిస్తుంది. పాటను మళ్లీ మళ్లీ చూసే విధంగా, ఆమె డాన్స్ స్టెప్స్ మళ్లీ మళ్లీ చూసే విధంగా ఉన్నాయి. సాధారణంగానే సాయి పల్లవి డాన్స్‌లో టాప్ హీరోయిన్. అలాంటి సాయి పల్లవికి ఇలాంటి డాన్స్‌కి స్కోప్ ఉన్న పాట పడితే ఎలా ఉంటుందో మరోసారి నిరూపించింది. గతంలో శ్యామ్ సింగరాయ్ సినిమాలో తన డాన్స్‌తో కట్టిపడేసిన సాయి పల్లవి ఆ తర్వాత పలు సినిమాల్లో డాన్స్ చేసినా ఆమె స్థాయికి తగ్గట్టుగా లేదు అనే చిన్న అసంతృప్తి ఫ్యాన్స్‌లో కనిపించేది. ఆ అసంతృప్తి ఈ పాటతో తొలగి పోతుంది. సాయి పల్లవి శివతాండవం అద్భుతంగా ఉంది. వందల మంది డాన్సర్స్‌తో చేసిన ఈ పాట సినిమా స్థాయిని పెంచే విధంగా ఉంది. ఈ పాటలో నాగ చైతన్య సైతం తన పరిధిని దాటి మరీ డాన్స్ చేసేందుకు కష్టపడ్డట్లుగా కనిపిస్తుంది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ పాటకు జొన్నవిత్తుల సాహిత్యంను అందించారు. వీజే శేఖర్ కొరియోగ్రఫీ అందించారు. అనురాగ్ కులకర్ణి, హరిప్రియ ఈ పాటను పాడారు. సాయి పల్లవి లంగా ఓనీ లుక్‌లో సింపుల్ అండ్ స్వీట్‌గా ఉన్నారు. ముఖ్యంగా సాయి పల్లవి మేకోవర్ ఆకట్టుకుంది. తండేల్ సినిమాపై ఉన్న అంచనాలు భారీగా పెరిగాయి. తండేల్ సినిమా జాలరీ యువకుడి నేపథ్యంలో సాగుతుంది. నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమా తప్పకుండా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే నమ్మకంను మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. తండేల్‌కి సాయి పల్లవి సెంటిమెంట్ కలిసి వస్తుందని ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు.

సంక్రాంతికి రావాలని ప్రయత్నించిన 'తండేల్'ని ఫిబ్రవరి నెలలో విడుదల చేయబోతున్నారు. బన్నీ వాసు ఈ సినిమా గురించి మాట్లాడుతూ నాగ చైతన్య, సాయి పల్లవిల కెరీర్ బెస్ట్ మూవీ అవుతుందని అన్నారు. వీరిద్దరి కాంబోలో ఇప్పటికే శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో లవ్ స్టోరీ సినిమా వచ్చి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అంతే కాకుండా ఇటీవల సాయి పల్లవి అమరన్ సినిమాతో వచ్చి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. కనుక తండేల్ సినిమా సైతం అదే స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే విశ్వాసంను అంతా వ్యక్తం చేస్తున్నారు. ఆ విశ్వాసం మరింతగా పెరిగే విధంగా నమో నమః శివాయ లిరికల్ వీడియో ఉంది. సాయి పల్లవి డాన్స్‌తో పాటు నటనతో మరోసారి అలరించబోతుంది.

# సేమ్ టూ సేమ్..

టాలీవుడ్‌లోని టాప్ హీరోల్లో ఇంట్రోవర్ట్ అనగానే గుర్తొచ్చే మొదటి పేరు ప్రభాస్. సినిమాల్లో బాహుబలి అయినా స్టేజ్ మీద మాట్లాడాలంటే మాత్రం ప్రభాస్‌కి టెన్షన్ ఎక్కువే. ఈ విషయాన్ని ఎన్నోసార్లు ప్రభాస్ కూడా బహిరంగంగానే చెప్పారు. కొన్నిసార్లు అయితే ఎక్కడ స్టేజ్ మీద మాట్లాడాల్సి వస్తుందోనని మైక్ కూడా తీసుకోరు డార్లింగ్. అయితే తాజాగా ప్రభాస్‌కి రామ్ చరణ్ కూడా తోడయ్యారంటూ ఓ కంపారిటివ్ వీడియోని సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు ఫ్యాన్స్.

ఎంత పెద్ద స్టార్‌కి అయినా స్టేజ్ ఫియర్ అనేది కామన్. ఎందుకంటే ఎదురుగా కొన్ని వేల మంది అభిమానులు ఉన్నప్పుడు వాళ్లని ఉద్దేశించి మాట్లాడాలంటే అది చిన్న విషయం కాదు. వాళ్లు సైలెంట్‌గా వినే రకమా అంటే అది కూడా కాదు. మాట్లాడుతుండగా ఈలలు, గోలలు, నినాదాలు చేస్తుంటారు. అయినా సరే వాళ్లని సముదాయించుకుంటే చెప్పాలనుకున్న విషయాన్ని చెప్పక తప్పదు. ఇలా స్టేజ్ మీద అద్భుతంగా మట్లాడే సినీ సెలబ్రెటీలు కూడా చాలా మందే ఉన్నారనుకోండి.

అయితే కొంతమంది మాత్రం ఈ విషయంలో కాస్త టెన్షన్ పడుతుంటారు. ముఖ్యంగా ప్రభాస్‌కి స్టేజ్ మీద మాట్లాడటం అస్సలు నచ్చదు. ఒకవేళ మాట్లాడాల్సి వస్తుందేమోనని స్టేజ్ ఎక్కగానే మైక్ పక్కన ఎవరుంటే వాళ్లకి ఇచ్చేస్తుంటారు. ఇక మీడియాతో చిట్ చాట్ అయినా కూడా ప్రభాస్ మైక్ ఎవరో ఒకరికి ఇచ్చేసి సైలెంట్‌గా ఉన్న సందర్భాలూ ఉన్నాయి. అలాంటి వీడియోలు కూడా సోషల్ మీడియాలో చాలా వైరల్ అయ్యాయి. అయితే తాజాగా రామ్ చరణ్ కూడా ఇలానే ఓ ఈవెంట్‌లో చేశారు. దీంతో ప్రభాస్-రామ్ చరణ్ ఫ్యాన్స్ తమ హీరోల వీడియోలని షేర్ చేస్తూ అందుకే ఇద్దరి మధ్య అంత ఫ్రెండ్ షిప్ అంటూ ఫన్నీ కామెంట్లు పెడుతున్నారు.

ఇంట్రోవర్ట్ కష్టాలు

గేమ్ ఛేంజర్ ప్రమోషన్స్ కోసం రామ్ చరణ్ ఇటీవల ముంబై వెళ్లిన సంగతి తెలిసిందే. అక్కడ స్టేజ్ మీదకి ఆహ్వానించగానే రామ్ చరణ్‌కి ఓ మైక్ ఇచ్చారు. దీంతో వెంటనే ఆ మైక్‌ని పక్కనే నిల్చున్న ఎస్‌జే సూర్య చేతిలో పెట్టేశారు చరణ్. అయ్యో మీరు తీసుకోండి అని సూర్య అంటుంటే వద్దు అంటూ చరణ్ అన్నారు. ఇంతలో వేరే ఒకరు మరో మైక్ తెచ్చి చరణ్‌కి ఇవ్వబోతే ఫర్లేదు వద్దు అంటూ చరణ్ వారించారు. ఈ వీడియోని గతంలో ప్రభాస్ స్టేజ్ మీద ఉన్న వీడియోతో కంపేర్ చేస్తూ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు నెటిజన్లు.

గతంలో సాహో, రాధే శ్యామ్, ఆదిపురుష్, కల్కి సినిమా ఈవెంట్లలో ప్రభాస్ కూడా ఇలానే తనకి మైక్ ఇస్తే వద్దంటూ చెప్పిన వీడియోలు అప్పట్లో వైరల్ అయ్యాయి. ఇప్పుడు ఈ రెండు వీడియోలు చూసి ఇంట్రోవర్ట్ కష్టాలు ఇలానే ఉంటాయంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక ప్రభాస్-రామ్ చరణ్ ఫ్రెండ్ షిప్ గురించి అందరికీ తెలిసిందే. తాజాగా బాలయ్య అన్‌స్టాపబుల్ షోలో ప్రభాస్‌కి రామ్ చరణ్ కాల్ చేసి మాట్లాడింది చూసి కామన్ ఫ్యాన్స్ మురిసిపోతున్నారు.

# కింగ్ ఆఫ్ జంగిల్



డాకు మహారాజ్ ట్రైలర్ వచ్చేసింది. బాలయ్య బాబు ఫ్యాన్స్ ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న తరుణం వచ్చేసింది. బాలయ్య విధ్వంసానికి ఈ సంక్రాంతి బాక్సాఫీస్ బద్దలు అయ్యేలా ఉంది. బాబీ విజన్, బాలయ్య యాక్షన్, తమన్ సంగీతం డాకు మహారాజ్‌ను నిలబెట్టేలా కనిపిస్తోంది. ఈ ట్రైలర్ చూస్తుంటే అన్ని అంశాలు జొప్పించే తీసినట్టుగా ఉంది. యాక్షన్, ఎమోషన్ ఇలా అన్ని సమ పాళ్లలో ఉన్నట్టుగా అనిపిస్తోంది. ఈ ట్రైలర్‌లో కింగ్ ఆఫ్ జంగిల్ అంటూ బాలయ్యకు ఇచ్చిన ఎలివేషన్స్ అదిరిపోయాయి. బాబి బాలకృష్ణని చాలా కొత్తగా చూపించాడు ట్రైలర్ చూస్తుంటే గూస్ బంప్స్ వస్తున్నాయి జై బాలయ్య జై జై బాలయ్య, సంక్రాంతి.. ఇక ఊపిరి పీల్చుకో.. డాకు వచ్చాడు..జై బాలయ్య, సంక్రాంతి కి బొమ్మ దద్దరిల్లుతుంది జై బాలయ్య, బాలయ్య దుమ్ము లేపాడు సంక్రాంతికి ఇక డబిడి దివిడే అంటూ ఫ్యాన్స్ కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. మొత్తానికి అభిమానులకు ఎలా కావాలో బాలయ్యను అలా చూపించడంలో బాలయ్య సక్సెస్ అయినట్టుగా కనిపిస్తోంది. డాకు మహారాజ్ ట్రైలర్‌ను గమనిస్తే.. ఇందులో ప్రగ్యా జైస్వాల్ రెగ్యులర్ గ్లామర్ హీరోయిన్‌లా మాత్రమే కాకుండా ఇంకా ఏదో స్పెషల్ యాక్షన్ సీక్వెన్స్ చేసినట్టుగా కనిపిస్తోంది. ఊర్వశీని గ్లామర్ స్టార్ కోసం వాడుకున్నట్టుగా కనిపిస్తోంది. శ్రద్దా శ్రీనాథ్ సైతం మంచి ఇంపార్టెంట్ రోల్‌ను పోషించినట్టుగా అనిపిస్తోంది.